


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 07, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా

# జయశంకర్ సార్ జయంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల ఆధ్వర్యంలో ఆదివారం నాలుగు కోట్ల ప్రజల గొంతుకైన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకను సహచర ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, సాగర్‌లు ప్రొఫెస్సర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సార్ తొలి అడుగు ఆదిబిందువైందని అన్నారు. 1952 నాన్ ముల్కి గోబ్యాక్ ఉద్యమంలో ఉరకలువేసిన యువనెత్తురని తెలిపారు. యువత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఐడిఓస లో ఇటీవల నూతనంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ ను టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్షతన ఆదివారం ఖమ్మం ఐడిఓసి లో సహచర ఉద్యోగులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పులా మొక్కను బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఐడిఓసిలోని కాన్ఫిరెన్స్ హల్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి



జి.ఎస్.ప్రసాద్ రావు,డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీం,కార్యదర్శి వేణుగోపాల్,టీఎన్జీవో టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,రఘునాథపాలెం ,వైరా అధ్యక్షులు సాయి శిరిణ్మయి, శివ స్వప్న వై.శ్జిల్లా మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శు లు శాబాసు జ్యోతి, స్వప్న, మల్లీశ్వరి, ట్రెజరర్ భాగం పవన్, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి,జిల్లా బాద్యులు, సైదులు ఫోరమ్‌ల అధ్యక్షులు బుద్దా రామకృష్ణ,పురుషోత్తం రెడ్డి,పిరంగి శ్రీనివాసరావు,వై. శ్రీనివాసరావు, నగేష్, కత్తుల రవి, గులాం అఫ్జల్, ఎస్ వీవీఎన్ రాజు, రమణా రెడ్డి, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు అజీజ్, లింగరాజు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో

# పొంగులేటి పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛా ర్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 11గంటలకు ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే ఐ ఎన్ టీ యూసీ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశాని కి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కూసు మంచి, ఖమ్మం, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో జరిగే పలు ప్రయివేటు కార్యక్రమా ల్లోనూ పొంగులేటి పాల్గొంటారని తెలిపారు. కావున జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయా లని దయాకర్ రెడ్డి కోరారు.

## కంటిలో



# కలకలం

## కండ్ల కలకతో తస్మాత్ జాగ్రత్త

- ఇంట్లో ఒకరికి వస్తే అందరినీ చుట్టేస్తుంది..
- వైద్యుల సలహాలు తప్పనిసరి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

**ఇటీవల కాలంలో** చాలా మంది ఓ వ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. ఎర్రగా మారిన కళ్లతో ఆస్పత్రులకు చేరుతున్నారు. దీనికి ప్రధాన కారణం వాతావరణమే. అధిక తేమతో కూడిన వాతావరణంతో కళ్లు ఇన్ ఫెక్షన్స్ బారిన పడుతున్నాయి. దీనిని వైద్య పరిభాషలో కండ్లకలక (కంజెక్టివైటీస్) అని పిలుస్తారు. లేదా పింక్ ఐస్ అంటారు. ఇది ప్రతి ఏడాది వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల తర్వాత అధికంగా వ్యాప్తి చెందే వ్యాధి. కొన్ని రిపోర్టుల ఆధారంగా పూణే నగరంలో 5 రోజుల వ్యవధిలో దాదాపు 2,000 మందికి పైగా కండ్ల కలక సమస్యతో ఆస్పత్రుల్లో చేరినట్లు చెబుతున్నారు. అలాగే ఢిల్లీలో కూడా గతేడాది కంటే 3-4రెట్లు అధికంగా ఈ కండ్ల కలక వ్యాప్తి చెందినట్లు తెలుస్తోంది. ఎడతెగని వర్షం, అధిక తేమతో కూడిన వాతావరణం ఇలాంటి అంటు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతా యని ఖమ్మం నగరానికి చెందిన కంటి వైద్య నిపుణులు డా.యలమంచిలి రామకోటేశ్వర రావు, డా.మాదిరాజు నందనందన్, డా.కే.శ్రీధర్ గౌడ్ హెచ్చరిస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కెరటం న్యూస్ ద్వారా ప్రజలకు తెలిపారు.

4వ పేజీలో..



# ప్రజలకు సేవ చేస్తేనే ఉద్యోగికి గుర్తింపు

- రైతుల సమస్యలను తీర్చిన వ్యక్తి తాసిల్దార్ పుల్లయ్య
- పదోన్నతులు పొందిఖమ్మం రెవిన్యూ డివిజన్‌కు రావాలి
- వీడ్కోలు సభలో మండల ప్రజా ప్రతినిధుల ఆకాంక్ష



తిరుమలాయపాలెం, ఆగస్టు 6, కెరటం న్యూస్

ప్రజలకు ఉత్తమ సేవలందిస్తే ఉద్యోగికి ఎంతో గుర్తింపు వస్తుందని తిరుమలాయపాలెం మండల ఎంపీపీ మంగీలాల్ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాసరావు అన్నారు ఆదివారం మండల కేంద్రమైన తిరుమలాయపాలెం లో రైతు వేదిక నందు జరిగిన తాసిల్దార్ పుల్లయ్య వీడ్కోలు సభ డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు అధ్యక్షతన జరిగింది ఈ సభలో వారు మాట్లాడుతూ తిరుమలయపాలెం మండలంలో రైతుల సమస్యలు ఎన్నో ఉన్నా వాటన్నిటిని పరిష్కరించి రైతులను కష్టాల్లో నుండి తొలగించిన తాసిల్దార్ పుల్లయ్య చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని వారన్నారు బదిలీపై వెళ్తున్న పుల్లయ్యకు వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వచ్చిపోతూ ఉంటారని వారు పని చేసిన కాలంలో ప్రజలకు చేసిన సేవలు గుర్తుంటాయని అన్నారు అటువంటి వారిలో పుల్లయ్య ఒకరని వారి సేవలను గుర్తు చేశారు . పే బ్యాక్ సొసైటీ అధ్యక్షులు జంగం లక్ష్మణరావు జన్మి జయపాల్ మాట్లాడుతూ మండలంలో అణగారిన వర్గాలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎంతో ప్రజల అభిమానాలు పొందిన పుల్లయ్య బదిలీపై వెళ్లడం బాధగా ఉన్న మరెన్నో ఉన్నత పదవులు పొంది తిరిగి ఖమ్మం రెవెన్యూ డివిజన్ కు రావాలని కోరారు వారి సేవలు ఈ ప్రాంత ప్రజానీకానికి ఎంతో అవసరమని తెలిపారు.




## ఎంతో సంతృప్తిగా ఉంది..

తిరుమలాయపాలెం మండలంలో పనిచేయడం నాకు ఎంతో సంతృప్తిగా ఉందని బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ డి పుల్లయ్య అన్నారు సన్మానం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా ఈ మండలం వచ్చినప్పుడు పిఓపి సమస్యలు మూడు వేలకు పైగా ఉన్నాయని మరో రెండు వేలు కలిపి 5000 ఉండగా జిల్లా కలెక్టర్ సూచనతో ఆ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని దానికి ఎంతో సంతృప్తి కలిగిందని చెప్పారు దీనిపై ఓ దినపత్రికలో రాష్ట్రస్థాయిలో పెద్ద వార్త రావడం జిల్లా కలెక్టర్ నన్ను అభినందించారని చెప్పారు మండలంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు ప్రజా ప్రతినిధులు ఎంతో సహకరించారని ఎవరు కూడా ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు స్థానిక శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారు ఏనాడు తనను ఈ పని చెయ్యి అని బలవంతం చేయలేదని అటువంటి ఎమ్మెల్యే అని నేను ఎన్నడు చూడలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేస్తున్నట్లు సబికుల అర్షద్వానాల మధ్య తెలిపారు. మండలంలో పత్రిక విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం అసంతృప్తిగా మిగిలిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి రెవెన్యూ ఉద్యోగి ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ తాను చేసే వృత్తిని ప్రజలకు సేవ చేసేందుకు అని గుర్తించాలని అన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది పూలమాలలతో పుల్లయ్యను ఘనంగా సన్మానించారు అనంతరం జ్ఞాపికనుఅందజేశారు పే బ్యాక్ సొసైటీ అధ్యక్షులు జంగం లక్ష్మణరావు జమ్మి జైపాల్ తహసిల్దార్ పుల్లయ్యను శాలువాతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాసరావు ఎంపీపీ బోడమంగీలాల్ గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు జోగులపాడు సర్పంచ్ లింగయ్య ఎర్రగడ్డ సర్పంచ్ రాజు తిరుమలయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు. డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి వీఆర్ఏలు శ్రీను అజీజ్ సుదర్శన్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ‘పే బ్యాక్ టు సొసైటీ’ పేద విద్యార్థినికి చేయూత

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య ఒక్కటే అని భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారని పే బ్యాక్ టు సొసైటీ బాధ్యులు జంగం లక్ష్మణరావు, కుమ్మరి పోశెట్టి జమ్మి జయపాల్, ఫిరంగి శ్రీనివాస్ వాసు లు గుర్తు చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివి వరంగల్ నీటిలో ఎంఎస్సీ కెమిస్ట్రీలో జాతీయస్థాయి జామ్ ఎంట్రన్స్ ద్వారా అర్హత పొంది సీటు సాధించిన చింతకాని మండలం కోదుమూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని కి రూ. 13500 లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే బ్యాక్ టు సొసైటీ సభ్యులైన నరసయ్య రిటైర్డ్ డీఎస్పి మరియు సిహెచ్ నాగేశ్వరరావు డి ఈ . కాల్వ దేవదాస్ పాల్వంచ కందుల విజయ్ హెల్త్ డిపార్ట్మెంట్ కూసుమంచి .జంగం సురేందర్ -గుంటూరు. డాక్టర్ జంగం సునీల్ కుమార్ –బెంగళూరు తదితరులు అందించిన ఆర్థిక సహాయం ఈ సందర్భంగా అందించడం జరిగిందని తెలిపారు చదివే పేద విద్యార్థుల అక్షరం ఆగిపోకూడదని ఉద్దేశంతో సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో పే బ్యాక్ టు సొసైటీ స్థాపించి ఎంతోమందికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ ప్రోమోటింగ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు ఫిరంగి శ్రీనివాసరావు (సవ్వడి సెల్ పాయింట్- వాసు) కుమ్మరి పోశెట్టి. జె రాములు, కొప్పుల సిద్దార్థ, భాస్కర్ రోహన్ తదితరులు పాల్గొన్నారు.





## పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ పెద్దల లంచ్ భేటీ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పెద్దలు ఆదివారం లంచ్ భేటీ అయ్యారు. ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి, టీపీసీసీ ఇంఛార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్ రెడ్డి, పొంగులేటి ప్రసాద రెడ్డి భేటీ అయ్యారు. పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి, రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా భేటీలో చర్చించినట్లు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

### తెలంగాణ యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల

# పలువురి దిగ్భ్రాంతి



### గద్దర్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజా గాయకులు, రచయిత, జన నాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు గుమ్మడి విఠల్ ఏ గద్దర్(77) మృతి చాలా బాధాకరం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గద్దర్ మృతి అణగారిన వర్గాల ప్రజలకు తీరని లోటని, గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయని అన్నారు. గద్దర్ మరణం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు

### తెలంగాణ యుద్ధనౌక గద్దర్ మృతి బాధకరం: పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ యుద్ధనౌక గద్దర్ మృతి బాధకరమని తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గద్దర్ మరణ వార్త తెలుసుకున్న ఆయన హైదరా బాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శిం చి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడు తూ గద్దర్ మాట ఓ తూటా అని.. పాట చైతన్య కెరటమని.. అరుణపతాక గొప్పతనాన్ని.. పేదల వ్యథలను.. కష్టాలను.. కన్నీళ్లను పాటగా పాడి పాలకుల తీరును ఎండగట్టిన గళం మూగబోవడం అత్యంత బాధకరమన్నారు. చరిత్రలో చెరిగి పోని, చెరపలేని అధ్యాయం గద్దర్ అని కొనియాడారు. గద్దర్ ఆత్మకు శాంతికలగాలని దేవుణ్ని ప్రార్థించారు. ఆయన సతీమణిని ఓదార్చారు.



### ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం:** గద్దర్ కుటుంబానికి సానుభూతి ఖమ్మం, ఆగస్టు 06 : ప్రజా ఉద్యమ కళాకారుడు, సుదీర్ఘకాలం పాటతో జీవించిన గద్దర్ అనారొగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపి, నివాళి అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గద్దర్ విద్యార్థి దశ నుంచి చనిపోయేంత వరకు పాటతోనే ఉన్నార న్నారు. తన పాటల ద్వారా తెలంగాణా ఉద్యమంలో ఎంతో ప్రభావాన్ని కలిగించిన గద్దర్ ను కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆయన మృతి కళా రంగానికి తీరని లోటని ఎంపీ నామ నివాలర్పించారు.



### ప్రజా గాయకుడు గద్దర్ ఆకస్మిక మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసింది: భట్టి విక్రమార్క (సీఎల్పీ నేత)

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజా గాయకుడు గద్దర్ (74) ఆకస్మిక మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. వారి పవిత్రాత్మకి శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ, సానుభూతి ప్రకటించారు. ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్.. పీపుల్స్ వార్, మావోయిస్టు, తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్లమంది ప్రజలను ఉత్తేజపరిచారని తెలిపారు. 1949లో తూప్రాన్‌లో జన్మించిన గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్‌రావు అని వారితో తనకున్న ప్రత్యేక అనుబంధాల్ని గుర్తు చేసుకొంటూ తన ఆటపాటలతో బహుజన, గిరిజన, దళిత, పేద ప్రజలు, విద్యార్థులు మరియు ఉద్యోగులను చైతన్యపరిచి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించివిధంగా ఉద్యమాలకు ఊపుతెచ్చిన గొప్పవ్యక్తి గద్దర్ గారని బంగారు తెలంగాణ చూడాలన్న వారి కోరిక తీరకుండానే ఈ లోకాన్ని విడిచి వెళ్ళడం చాలా బాధాకరమని అన్నారు.

### గద్దర్ మరణం ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు: పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ (జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు)

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో ఈరోజు హైదరాబాద్ లో ఒక ప్రవేట్ ఆసుపత్రిలో మరణించారు వారి మృతి పట్ల తీవ్ర సంతాపం తేలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, వారి మరణం ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటని ఆ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు.

### గద్దర్ మృతికి సంతాపం

**చింతకాని, కెరటం న్యూస్:** ప్రజాయుద్ధనౌక, తాడిత, పిడిత, దళిత బహుజన, వర్గాల నాయకుడు ప్రముఖ ప్రజా నాట్యమండలి గాయకుడు సర్దార్ గద్దర్ (పూర్తి పేరు గుమ్మడి విఠల్ రావు) మృతి ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమని గాంధీనగర్ కాలనీ పంచాయతీ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు వంగూరి రమేష్ అన్నారు. 1948లో మేదక్ జిల్లా తుప్రాన్ గ్రామంలో 1948లో లచ్చయ్య, శేషయ్య దంపతులకు జన్మంచాడు. అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 6వ తేదీ సాయంత్రం తుది శ్వాస విడిచినారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని వంగూరి రమేష్ కోరారు.

### గద్దర్ మరణం ప్రజా సాంస్కృతిక రంగానికి తీరని లోటు: నున్నా నాగేశ్వరరావు (సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి)



**ఖమ్మం బ్యూరో, ఆగస్ట్ 6, కెరటం న్యూస్:** ప్రజా గాయకుడు, విప్లవ కళాకారుడు గద్దర్ మరణం విప్లవ, ప్రజా సాంస్కృతిక రంగానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆయనకు సిపిఎం జిల్లా కమిటి పక్షాన విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేదలు, కార్మిక, కర్షక శ్రామిక జనావళిపై భూస్వాములు, పెత్తం దార్లు, దోపిడీ పాలక వర్గాలు సాగిస్తున్న దోపిడిని, అణచివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన వ్రాసిన పాటలు తుపాకి తూటాల్కె ప్రజల్లో వర్గ కసిని రగిలించాయి. కార్మికుల వేతనాలు, పేదలకు భూమి, కూలి, పోడు పోరా టాలకు, వర్గ ఉద్యమాలకు ఆయన సృష్టించిన సాహిత్యం మందుగుండ్కె పేలిందన్నారు. ఖమ్మం జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ సిపిఎం సార్థ్యంలో సాగిన ప్రజా సామాజిక సంఘాల వేదిక (టి-మాస్) లో భాగస్వామి అయిన గద్దర్ పాటలు, మాటలతో వర్గ సామాజిక చ్కైతన్యాన్ని కలిగించారని గుర్తు చేశారు.

### గద్దర్ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ప్రముఖ కవి,ప్రజా గాయకులు గద్దర్ మృతి పట్ల రాజ్యసభ సభ్యు లు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. గద్దర్‌గా పేరొందిన విఠల్ కవిగా,గాయకుడిగా ఆట, పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని చూర గొన్నారని ,ప్రజలలో చైత న్యం పాదుగొల్పారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందే శంలో పేర్కొన్నారు.గద్దర్ అకాల మరణం తెలంగాణ సమా జానికి తీరని లోటని,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమి త్రులు,అభిమానులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతా పం, సానుభూతి తెలిపారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

### ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణం తీరని లోటు: తాతా మధుసూధన్ (ఎమ్మెల్సీ)

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలియాస్ గుమ్మడి విఠల్ మరణం పట్ల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ తాతా మధుసూధన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పాటతో ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ జనం గుండెల్లో చిరకాలం జీవించే ఉంటాడ న్నారు. పల్లె పాట మీద ప్రేమ పెంచుకుని, జనం పాటను గుండెకు హత్తుకుని, పోరుపాటను ఎగిరే ఎర్రజెండా కు అద్దిన, ప్రజల గుండె గొంతుక ప్రజా యుద్ధనౌక అందించిన స్ఫూర్తి చరిత్ర మరవదు.. ఆయన పాట అన్ని కాలాల్లో వినిపిస్తునే ఉంటుంది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.





# కంటిలో కలకలం

## కండ్ల కలకతో తస్మాత్ జాగ్రత్త

### ఇంట్లో ఒకరికి వస్తే అందరినీ చుట్టేస్తుంది..

### వైద్యుల సలహాలు తప్పనిసరి..







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**వర్షాలు కుమ్మేస్తున్నాయి.** మబ్బులు పట్టిన వాతావరణం చాలా మందికి ఆహ్లాదాన్ని పంచుతోంది. అదే సమయంలో విసుగును తెప్పిస్తుంది. మరో వైపు సీజనల్ వ్యాధులను వ్యాపింపజేస్తుంది. ఇటీవల కాలంలో చాలా మంది ఓ వ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. ఎర్రగా మారిన కళ్లతో ఆస్పత్రులకు చేరుతున్నారు. దీనికి ప్రధాన కారణం వాతావరణమే. అధిక తేమతో కూడిన వాతావరణంతో కళ్లు ఇన్ ఫెక్షన్స్ బారిన పడుతున్నాయి. దీనిని వైద్య పరిభాషలో కండ్లకలక(కంజెక్టివైటీస్) అని పిలుస్తారు. లేదా పింక్ ఐస్ అంటారు. ఇది ప్రతి ఏడాది వర్షా కాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల తర్వాత అధికంగా వ్యాప్తి చెందే వ్యాధి. కొన్ని రిపోర్టుల ఆధారంగా పూణే నగరంలో ఐదు రోజుల వ్యవధిలో దాదాపు 2,000 మందికి పైగా కండ్ల కలక సమస్యతో ఆస్పత్రుల్లో చేరినట్లు చెబుతున్నారు. అలాగే ఢిల్లీలో కూడా గతేడాది కంటే మూడు నుంచి నాలుగు రెట్లు అధికంగా ఈ కండ్ల కలక వ్యాప్తి చెందినట్లు తెలుస్తోంది. ఎడతెగని వర్షం, అధిక తేమతో కూడిన వాతావరణం ఇలాంటి అంటు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ఖమ్మం నగరానికి చెందిన కంటి వైద్య నిపుణులు డా.యలమంచిలి రామకోటేశ్వర రావు, డా.మాదిరాజు నందనందన్, డా.కే.శ్రీధర్ గౌడ్ హెచ్చరిస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కెరటం న్యూస్ ద్వారా ప్రజలకు తెలిపారు.

### వర్షాకాలంలో కళ్ల కలక ఎందుకు వస్తుంది..

సాధారణంగా వ్యక్తుల ముక్కు, సైనస్ లలో నివసించే బ్యాక్టీరియా కారణంగా ఈ కండ్ల కలక వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో గాలిలో తేమ అధికంగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్ లకు వాహకంలా పనిచేస్తుంది. ఒకరి నుంచి మరొకరికి వేగంగా ప్రయాణించడానికి ఉపకరిస్తుంది. ఈ బ్యాక్టీరియా, వైరస్ లా కారణంగా వ్యాపించే కండ్ల కలక అంటు వ్యాధి. ఇది సోకినప్పుడు కళ్ల చుట్టూ ఎరుపు, నీరు, దురద, గుచ్చుకోవడం, నొప్పి, వాపు వంటివి సాధారణంగా కనిపిస్తాయి. కండ్లకలక ఉన్న చాలా మంది రోగులు కొంత వైరల్ జలుబు, దగ్గు, జ్వరంతో కూడా బాధపడుతూ ఉంటారు. అయితే మరోరకమైన కండ్ల కలక కూడా ఉంది. ఇది పుప్పొడి, సిగరెట్ పొగ, క్లోరిన్, కారు పొగలు, వాతావరణంలో మరేదైనా ప్రతి చర్య కారణంగా అలెర్జీ వచ్చి కండ్ల కలక రావొచ్చు. ఇది అంటు వ్యాధి కాదు. ఈ తరహా కండ్ల కలక కూడా పై చెప్పిన లక్షణాలను చూపిస్తుంది. మీ కళ్లు దురదగా, ఎర్రగా, నీరు ఎక్కువ కారుతూ కనిపిస్తుంది. అయితే ఇది ఒకరి నుంచి మరొకరి వ్యాపించదు. మీరు ఒకవేళ బ్యాక్టీరియా, వైరస్ల వల్ల కండ్ల కలక వస్తే మీరు జాగ్రత్త పడాలి. మీ నుంచి మరొకరికి వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి వేరే వ్యక్తులకు దూరంగా ఉండాలి. ఇది మరింత వ్యాప్తి చెందకుండా, నివారించేందుకు పలు సూచనలు నిపుణులు అందిస్తున్నారు. అవేంటో చూద్దాం రండి.

### సరైన పరిశుభ్రత పాటించాలి: డా.వై.రామకోటేశ్వరరావు (కంటి వైద్య నిపుణులు, ఖమ్మం)

ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా సబ్బు, నీటితో మీ చేతులను శుభ్రంగా కడుగుకో వాలి. మురికి చేతులతో మీ కళ్లను తాకకూడదు. మీ కళ్లను రుద్దవద్దు.. మీకు ఇన్ఫెక్షన్ సోకితే, కళ్లలో ఇబ్బంది ఉన్నా వాటిని ఎక్కువగా తాకకూడదు. అలా రుద్దితే ఇన్ఫెక్షన్ మరింత అధికమయ్యే అవ కాశం ఉంటుంది. తగినంత జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యక్తిగత వస్తువులను పంచు కోవద్దు.. మీ కళ్లకు తాకే టవల్ లేదా కర్చీఫ్ వంటి వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోవద్దు.



### శుభ్రమైన గుడ్డతో వెచ్చదనాన్ని అందించండి: డా.మాదిరాజు నందనందన్ (శ్రీ గురుదత్తా నేత్రాలయ వైద్య నిపుణులు)

మీ కంటి ఇన్ఫెక్షన్‌ను తగ్గించడానికి కంటికి ఆవిరి పట్టించండి. శుభ్రమైన వస్త్రంతో వెచ్చదనాన్ని కంటికి తగిలేలా చూడాలి. మేకప్ మానుకోవాలి.. కండ్ల కలక వచ్చినప్పుడు నేత్రాలకు ఎటువంటి మేకప్ వేయవద్దు. వాటిల్లో ఉండే రసాయ నాలు మీ కళ్ల పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది. అలాగే చికిత్స చేసినా పరిస్థితి అదుపులోకి రావడానికి సమయం పడుతుంది. ఈత కొట్టడం మానుకోండి.. వర్షాకాలంలో ఈ కొలనుకు దూరంగా ఉండటం మేలు.



### కంటి వైద్య నిపుణులను సంప్రదించాలి..డా.కే.శ్రీధర్ గౌడ్ (మీనాక్షి కంటి హాస్పిటల్)

కండ్లకలక అనేది కనురెప్పను మరియు కనుబొమ్మను ల్కైన్ చేసే కంజుం క్టివా అని పిలువబడే పారదర్శక పొర యొక్క వాపు లేదా ఎరుపు. వర్షాకాలంలో కండ్లకలక లేదా పింక్ ఐ కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. కండ్లకలక యొక్క తేలికపాటి కేసులు కొన్ని రోజుల నుండి కొన్ని వారాలలో వాటంతట అవే పరిష్కారమవు తాయి, అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీయ వైద్యం చేయకూడదు. మీ కండ్లకలక లక్షణాలలో కళ్ళలో నొప్పి, పిల్లలలో తీవ్రమైన వాపు, తీవ్రమైన ఎరుపు (రక్తపు మచ్చలు), కాంతికి సున్నితత్వం మరియు మెరుగుపడని లక్షణాలు ఉంటే, వైద్యుడిని సందర్శించడం తప్పనిసరి.



# రక్తదానం తలసేమియా చిన్నారులకు ప్రాణదానం

- ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు
- ఘనంగా స్నేహితుల దినోత్సవం
- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్



**ఖమ్మం, ఆగస్టు 6-కెరటం న్యూస్:**

అత్యంత ప్రమాదకర వ్యాధి అయిన తల సేమియా సోకిన చిన్నారులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో సంకల్ప సేవ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతమైందని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ కోరారు.

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో ఆదివారం తల సేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాటాడుతూ.. రక్తదానం ప్రాణదానమన్నారు. రక్తదాన శిబిరంలో 50 మంది రక్తం దానంచేయడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య, డాక్టర్ ఆదిశంకర్రావు, డాక్టర్ శోభారాణి లు మాట్లాడుతూ.. లక్ష మందిలో ఒకరికి వచ్చే భయంకరమైన వ్యాధులలో తలసేమియా వ్యాధి ఒకటని ఆ వ్యాధి లక్షణాలను అనుసరించి చికిత్స చేయాల్సి ఉంటుందన్నారు. శరీరంలో ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచడానికి 15 నుంచి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కిస్తారని, ఎముకల మూలుగలో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు అన్నారు. దీన్ని వైద్య పరిభాషలో బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు తలసేమియా చిన్నారులకు ప్రాణదానం చేసిన వారవుతారని రక్తదానంపై అవగాహన కల్పించారు. ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేయొచ్చని సూచించారు.

**ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు**

తెలంగాణ సిద్ధాంత కర్త "ప్రొఫెసర్ జయశంకర్ సార్" జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు.

**ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం**

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా .. పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాడ్జ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అని పాడుకున్నారు. 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఇందిరా, రాజేశ్వరపురం సర్పంచ్ దండ పుల్లయ్యలతో పాటు సభ్యులైన వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, రామనాథం, నర్సింహారావు, శంకర్, అంబాల వెంకటేశ్వర్లు, సత్యం, దామోదర్ రెడ్డి, వనజ, నేహా, మంగ, మాధవి, రమ, ఖమ్మం ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, సీనియర్ జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, వెంకట కృష్ణారావు, పేపర్ భద్రయ్య, జ్యోతిలు తదితరులు పాల్గొన్నారు.



## డిస్టిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం, ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం శ్రీరామ్ హెల్స్ బోనకల్ రోడ్ శ్రీ దుర్గా భవాని వృద్ధులు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం మరియు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలసేమియా హాస్పిటల్ డాక్టర్ ఆర్.దివ్య ( ఎంబీబీఎస్ ) పాల్గొని అక్కడున్న వృద్ధులకు బిపి , షుగర్ మరియు హెల్త్ చెకప్ చేసి ఉచితంగా మందులను అందజేశారు . ఆరోగ్యం , శుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు . అలాగే వివాహానికి ముందు హెచ్ బీ ఏ2 పరీక్ష చేయించుకుంటే పుట్టబోయే పిల్లలకు తలసీమియా వ్యాధి రాకుండా అరికట్టవచ్చు అనే ఒక మంచి సందేశం యూనియన్ టీ షర్టుపై ముద్రించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . ఈ విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల యూనియన్ వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్ మరియు సభ్యులు వంకాయల నవీన్ , మాణిక్యాల మోహనరావు , సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్ , భారతమ్మ , లవకుమార్ , తోటపల్లి మురళి , సాయి , విజయ్ , సన్నీ మరియు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ అమరావతి రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించిన తెలుగుదేశం నాయకులు



**చింతకాని, కెరటం న్యూస్:** చింతకాని మండలం వందనం గ్రామం లో గ్రీన్ ఫీల్డ్ రోడ్డుని అమరావతి రోడ్ , క్రాసింగ్ దెగ్గర ప్రభుత్వం వ్యాపార దృక్పథం తో సన్న చిన్నకారు రైతులు అనే విచక్షణ లేకుండా కేవలం కూడలి వద్ద 38 ఎకరాలు సేకరించటాన్ని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. అసలు అక్కడ ఎందుకు అంత భూమి అవసరమో ప్రభుత్వం చెప్పలేదు, కోకాపేట లో యకరం 100 కోట్లకు అమ్మినట్టుగా కూడలి ఏర్పడిన తరువాత, రియలెస్టేట్ భూమ్ ని చూపెట్టి ప్రభుత్వాలు డబ్బులు దండుకోనేటందుకు పన్నిన కుట్ర అని ఒక వేళ ప్రభుత్వం కావాలనుకుంటే , ఇప్పటికే అక్కడ వున్నటువంటి కోటి రూపాయల మార్కెట్ ధర ప్రకారం రైతులకు చెల్లించాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ రోజు తెలుగుదేశం పార్టీ తరుపున సంబంధిత రోడ్ల కూడలి ప్రాంతానికి వెళ్లి పరిశీలించిన మీదట ప్రభుత్వాన్ని అకారణంగా రైతులను మోసం చేసి నష్టపరచ వద్దని రైతుల తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ , లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు , తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రధినిది చుండూరు రాజరాజేశ్వరి, రాష్ట్ర నాయకులు చేతుల నాగేశ్వరరావు , చింతకాని మండల పార్టీ కో ఆర్డినేటర్ నున్నా తాజుద్దీన్, నాయకులు పాలడుగు క్రిష్ణప్రసాద్, వందనం గ్రామ ఉపసర్పంచ్ షేక్ అమీన్సాబ్, కొండా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** ఆదివారం శాసనమండలి ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు, సహచార శాసనమండలి సభ్యులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ఏర్పాటుకు అంకితం చేసిన వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ గారి 89వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ జయశంకర్ సార్ తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ.. సార్ సేవలు చిరస్మరణీయంగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని, నాటి వారి ఆలోచన ఆశయాలే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, వారి ఆశయాలని నిరంతరం కొనసాగుతాయని, సార్ మన మధ్య లేకున్నా, మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**గుమ్మడి నరసయ్య డిమాండ్**

**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

గ్రామపంచాయతీ కార్మికులు 32 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కనికరం లేకుండా పోతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో పని చేయించుకుని అనేక అవార్డులు అందుకున్న అవార్డులకు గాను ఫలితం లేకుండా పోయింది ఏంటనకా వాన వెనక ఉదయాన్నే లేచి గ్రామపంచాయతీని పరిశుభ్రంగా చేసినటువంటి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడతా ఉంది రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మన రాష్ట్రంలో ఇస్తున్నటువంటి జీతాలు వేరే రాష్ట్రాల్లో లేదని అంటా ఉన్నారు కానీ మన రాష్ట్రంలో ఎమ్మెల్యేల జీతం ఉన్న వేరే రాష్ట్రాల్లో లేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటా ఉంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీతో మాట్లాడి తక్షణమే వారికి ఇచ్చినటువంటి హామీలను వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యకములో సిపిఐ ఎంఎల్ ప్రజా పంధా రఘునాధపాలెం మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్ సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ. సిపిఐ ఎంఎల్ ప్రజా పందా డివిజన్ నాయకులు ధరావత్ లక్ష్మణ్. సిపిఐ ఎంఎల్ ప్రజాబందా డివిజన్ నాయకులు మందా సురేష్ పాల్గొని ప్రసంగించారు.